# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.


## నయోమి మరియు రూతు (Naomi and Ruth)

జాయిసీ మోరీస్ By Joyce Morris 24/05/1987

రూతు గ్రంధమును గురించి ధ్యానం చేయడానికి మేము ఇష్టపడుచున్నాము ఎందుకనగా మనము అన్వయించుకోదగిన ఎన్నో అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ గ్రంధములో ఇద్దరు వ్యక్తులు వారు ఎదుర్కొన్న క్లిష్టమైన పరిస్థితులద్వారా ఏ విధంగా విధేయతను నేర్చుకున్నారో దాని గురించి వివరించబడింది. ఈ క్లిష్ట పరిస్థితులన్నీ కూడా వారికి దేవునితో ఉన్న సంబంధాన్ని స్థిరపరచేలా చేశాయి.

నయోమి తన భర్త, తన ఇద్దరు కుమారులు యూదా బెత్లెహేముకు చెందినవారు. యూదా బెత్లెహేము అనగా స్తుతినొందు పట్టణము. మరొక మాటలో చెప్పాలంటే, ఎల్లప్పుడు తండ్రియైన దేవునితో సహావాసము చేసే స్థలములో వారు ఉన్నారు. స్తుతి ఆరాధనలతో తండ్రికి కృతజ్ఞతలు తెలియచేసే స్థలములో (వారి మనస్సులో) వారు ఉన్నారు.

ఆ కాలములో ప్రజలపై దేవుడు న్యాయాధిపతును ఉంచాడు. దేవుని ఆత్మనుండి వచ్చిన దేవుని వాక్కును బట్టి పరిచర్య చేయువ్యక్తి న్యాయాధిపతి. ఈ వాక్కు తీర్పునివ్వడానికి, తప్పును సరిచేయడానికి మరియు మన జీవితాలలో వివిధ కోణాలలో క్రీస్తును పోలి లేని విషయాలలో మార్పును తీసుకువస్తుంది. ఈ వాక్కు క్రీస్త స్వరూపములోనికి మనలను తీసుకువచ్చును. ఈ న్యాయాధిపతుల దినములయందు ఆ దేశములో కరువు సంభవించెను.

మంచిది, ఈ వాక్కు నీ దేశములో కరువు రావడానికి కారణమవుతుంది. మరొక మాటలో చెప్పాలంటే, నీలో ఉన్న స్వార్ధము లేదా నీ స్వచిత్తము నశించడానికి ఈ వాక్కు కారణమవుతుంది. తండ్రి చిత్తాన్ని చేయడానికే ఆయన వచ్చానని యేసు చెప్పెను. నిజముగా నీ జీవితమును ప్రభువుకు అప్పగించి, ఆయనను నీ ప్రభువుగా అంగీకరించినట్లయితే, నీ మనస్సులో ఒక గొప్ప మార్పు చోటు చేసుకుంటుంది. ఆయన కోరికలే నీ కోరికలుగా మారిపోతాయి. ఈ మార్పు క్రీస్తునందు సమృద్ధియైన జీవము లోనికి నిన్ను తీసుకువెళుతుంది. ఈ మార్పు లోకసంబంధమైన మనస్సు నుండి విడిపించి, క్రీస్త మనస్సుతో నిన్ను నింపుతుంది. నీతి, సమాధానము, పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నటువంటి దేవుని రాజ్యాన్ని నీవు అనుభవించునట్లు చేస్తుంది. భూమిమీద ఆదాము స్వభావము మరియు శరీర కోరికలకు సంబంధించిన వాటిపై పనిచేయుటకుగాను దేవుడు ఒక పరిచర్యను లేవనెత్తుచున్నాడు. మార్కు సువార్త 8:34-37 లో యేసుప్రభువు వారు ఈ విధంగా చెప్పుచున్నారు **“ అంతట ఆయన తన శిష్యులను, జన సమూహమును తన యొద్దకు పిలిచి నన్ను వెంబడింపగోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువ యెత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును, నా నిమిత్తమును, సువార్త నిమిత్తమును తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని రక్షించుకొనును. ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము?**

**మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా యేమి ఇయ్య గలుగును?''** పౌలు ఈ విధంగా చేయడానికి నేర్చుకున్నాడు మరియు ఆయన అనుభవములో నుండి ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 3:8-11 లో ఈ విధంగా వ్రాస్తున్నాడు. **''అయినను యేవేవి నాకు లాభకరములై యుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని. నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను. క్రీస్తును సంపాదించుకొని ధర్మశాస్త్ర మూలమైన నా నీతిని గాక, క్రీస్తునందలి విశ్వాసమువలనైన నీతి, అనగా విశ్వాసమును బట్టి దేవుడు అనుగ్రహించు నీతి గలవాడనై, ఆయన యందు అగపడు నిమిత్తమును, ఏ విధము చేతనైనను మృతుల లోనుండి నాకు మన రుత్థానము కలుగవలెనని ఆయన మరణ విషయములో సమానాను భవము గలవాడనై, ఆయనను ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తమును ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచు కొనుచున్నాను''.** పౌలు తన ధనాన్ని అధికారాన్ని, తన మత సంబంధమైన నమ్మకాలను, పేరు ప్రతిష్టలను, శరీర సంబంధమైన కోరికలను అన్నిటిని క్రీస్తు కొరకు అనగా ఆయనను ఎరుగు నిమిత్తము పెంటగా ఎంచుకున్నాడు. దేవుని శక్తిని పునరుత్థాన బలమును పొందుట కొరకు అన్నిటిని విడిచిపెట్టాడు. క్రీస్తు మరణ విషయములో సమానాను భవము పొందడానికి పౌలు ఇష్టపడుతున్నాడు. మరొక మాటలో చెప్పవలెనంటే శరీర సంబంధమైన మనస్సు విషయంలో( స్వచిత్తం) పూర్తిగా మరణించి క్రీస్తు నందు తిరిగి లేవడానికి అతను ఇష్టపడ్డాడు. అయితే పౌలు ఇంకా ఇలా వ్రాస్తున్నాడు, అనేకులు క్రీస్తు '' సిలువకు'' శత్రువులుగా ఉన్నారు అంటున్నాడు. 18 మరియు 19 వచనాలు**''అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడచుకొనుచున్నారు; వీరిని గూర్చి మీతో అనేక పర్యాయములు చెప్పి ఇప్పుడును యేడ్చుచు చెప్పుచు న్నాను. నాశనమే వారి అంతము వారి కడుపే వారి దేవుడు. వారు తాము సిగ్గుపడవలసిన సంగతుల యందు అతిశయ పడుచున్నారు. భూ సంబంధమైన వాటియందే మనస్సునుంచు చున్నారు''** మరొక మాటలో చెప్పాలంటే వారు తిరిగి లోకములోనికి వెళ్లిపోయారు. సిలువనెత్తుకోవడానికి వారు ఇష్టపడుట లేదు ( క్రీస్తు మనస్సుకు లోబడుటకు మరియు వారి జీవితాలను ఆయన యొద్ద పెట్టుటకు) ఎందుకనగా వారి కడుపే వారి దేవుడు( శరీర సంబంధమైన మనస్సు లేదా శారీరక కోరికలు). ఆత్మ చేత నడిపించబ డటానికి వారు ఇష్టపడరు- వారు ఆశించినదానినే చేయడానికి ఇష్టపడతారు. చాలా సంవత్సరాలుగా నేను చాలా మందిని గమనించాను. వారు దేవుని దగ్గరకు రావడం, దేవుడు వారి జీవితాలలోని అనేక అంశాలతో డీల్ చెయ్యడం మొదలు పెట్టినప్పుడు వారిలో కొంతమంది దేవునికి విధేయత చూపించి దేవునిలో అభివృద్ధి చెందారు. కొంతమంది దేవునికి అవిధేయత చూపించి దేవునినుండి చాలా దూరంగా వెళ్లిపోయినవారున్నారు. ఇలాంటి వారు మార్పు చెందడానికి ఇష్టపడరు. వారి శరీరాశలను అనుసరించి లోకసంబంధంగా నడిచే మార్గాన్ని వారు ఎన్నుకున్నారు. దేవుని కంటె వారు ఈ లోకాన్ని ఎక్కువగా ఆశించడం వల్ల వారు క్రీస్తు సిలువకు శత్రువులుగా మారిపోయారు. కొన్నిసార్లు దేవునికి అవకాశము ఇవ్వకుండా నేను దానిని నా జీవితంలో ఉండాలని కోరుకుంటున్నాను, నన్ను ఒంటరిగా ఒదిలెయ్యి దేవా అని అంటాము. స్వచిత్తాన్ని విడిచి ప్రతి దినము సిలువనెత్తుకోవడం అనేది-ఈ ప్రక్రియలో మొదటి విషయం. నీ స్వచిత్తాన్ని తండ్రికి అప్పగించినప్పుడు

నీవు పునరుత్థాన జీవములోనికి ప్రవేశిస్తావు. దేవుడు న్యాయాధిపతులను లేపినప్పుడు, నయోమి మరియు ఆమె భర్త దేవుని ఇల్లును వదిలిపెట్టారు ఎందుకనగా వారు మార్పును కోరుకొనడానికి ఇష్టపడలేదు. వారు మోయాబు దేశానికి వెళ్లిపోయారు అని ఇక్కడ చెప్పబడుతుంది. మోయాబు అనగా దేశ సంచారము అని అర్ధము. మనస్సు సంచారాన్ని ఇది సూచిస్తుంది(సంకుచిత మార్గము) వారు దేవుని వాక్యానికి దేవుని ఆత్మకు అవిధేయత చూపిన కారణంగా వారు అరణ్యామార్గములోనికి వెళ్లిపోయారు (వారి మనస్సులో).

నయోమి అనగా తియ్యనిది, నా ఆనందము, నా ప్రియమైనది, నా మనోహరము అని అర్ధము. నీ మనస్సునందు ఆయన ఆనందించి దానిని నా మనోహరమైనది అని పిలిచేవాడుగా ఉన్నాడు. ఎందుకనగా నీ మనస్సు దేవుని ఆత్మతో ఏకమై ఆయనతో సహవాసము కలిగి యుంది కాబట్టి. దేవుడు ఆయన స్వరూపాన్ని ఈ భూమి మీద నీ ద్వారా ఉత్పత్తి చేయుటకుగాను, ఆయన వాక్యమనే విత్తనముతో నీమనస్సును నింపుతున్నాడు. నీ ఆలోచన విధానము, నీ వైఖరిని మార్చుటకు నిష్కళంకమైనటువంటి ఆయన వాక్యమనే విత్తనమును నీ మనస్సులో నాటియుండడాన్ని బట్టి నీవు దేవుని రాజ్యాన్ని అనుభవించగలవు.

మంచిది దేవుని రాజ్యము అంటే యేమిటి? దేవుని రాజ్యము అనగా నీతి, సమాధానము, పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది. వీటిని మీకు అనుగ్రహించడం ఆయనకు ఆనందము మరియు క్రీస్తు మనస్సులో మీరు నడవాలని ఆయన కోరికయై యున్నది.

దేవుని యొద్దకు రావడానికి ముందు మన మనస్సులో లోకానికి సంబంధించిన కొన్ని అంశాలున్నాయి అవి దేవుని రాజ్యాన్ని అనుభవించడానికి ఆటంకముగా ఉంటున్నాయి. దేవుని రాజ్యాన్ని అనుభవించడానికి ఆటంకముగా ఉన్నటువంటి మన మనస్సులో పాతుకుపోయిన లోక సంబంధమైన అంశాలను దహించి వేయబడుటకు దేవునికి అవకాశము ఇవ్వాలి.

నయోమి దేవుని కలిగి యున్నప్పటికీ, లోకానికి సంబంధించిన కొన్ని విషయాలు ఆమెలో ఇంకా ఉన్నాయి. నయోమి మరియు ఆమె భర్త, దేవుని ఇల్లుగా పిలువ బడే స్థలములో ఉన్నారు. వారి మనస్సులో ఇంకా నిలిచియున్న దానిని బట్టి దేవుడు తీర్పు తీర్చడం మొదలు పెట్టినప్పుడు, వారు దేవుని ఇల్లును వదిలి మోయాబు దేశంలో సంచారము చేయడం మొదలుపెట్టారు. మరొక మాటలో చెప్పాలంటే వారు మరల తిరిగి లోకములోనికి వెళ్లిపోయారు. వారు లోకములో ఉన్నంతకాలం దేవుని నీతిని, సమాధానమును, ఆనందమును అనుభవించలేరు. నీ జీవితాన్నంతటిని దేవునికి అప్పగించడం అనేది తేలికైన విషయం కాదు, దాని కొరకు చాలా వెచ్చించాలి. **<u>తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తము సువార్త నిమిత్తమును తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని రక్షించుకొనును.</u>** నీ జీవితాన్నంతటిని దేవునికి ఇచ్చినప్పుడు దేవుని కంటె విలువైనది యేదియు లేదని నీవు తెలుసు కుంటావు. పౌలు ఆయనకున్న వాటినన్నిటిని పెంటగా ఎంచుకున్నాడు. మనకు ఈ లోకం ఇచ్చేదంతా మరణము మరియు నాశనమే. కాని మనము కలిగియుండ వలసినది దేవుని మాత్రమే.

దేవుడు నిన్నెంతగానో ప్రేమించాడు మరియు ఆయన నీతో సహవాసం కొరకు ఆశిస్తున్నాడు. ఎలాంటి పరిస్థితి మనకెదురైనప్పటికి, పరిపూర్ణంగా ఆయనకు మనలను మనం అప్పగించుకోవాలని ఆయన కోరుచున్నాడు. క్రీస్తు వారసత్వాన్ని నీకు ఇవ్వడానికి ఆయన కోరుచున్నాడు. నీ వారసత్వము

ఆయనే. దేవుని స్వభావమును కలిగి నడుచుట మరియు దేవుని రాజ్య రహస్యాలను స్వతంత్రించుకొనుట నీ వారసత్వమై యున్నది. ఈ ప్రజలను, ఈ సృష్టిని ప్రభువు దృష్టితో చూచి, ఇదివరకెన్నడు చేయని విధంగా వారిని అర్ధం చేసుకోగలిగే సామర్ధ్యమును నీవు కలిగియుండుటయే నీ వారసత్వము. ఆయన ప్రేమను నీకివ్వడానికి ఆయన ఇష్టపడుచున్నాడు తద్వారా ఎడతెగక ఆయన ప్రేమలో నీవు నడుచుచూ దేవుని మార్గమును గూర్చి తెలియని వారి యెడల ఆయన క్షమాపణను నీవు కలిగియుండాలని ఆయన కోరుచున్నాడు. నయోమి మరియు ఆమె భర్త వారు దేవుని యెడల చూపిన అవిధేయతకు గొప్ప ప్రాయశ్చత్తము అనుభవించవలసి వచ్చింది. వారి అవిధేయత వారి మొత్తం కుటుంబం మీదికి శ్రమను తీసుకువచ్చింది. అవిధేయత శ్రమను తీసుకువస్తుంది! ద్వితీయోపదేశకాండము 11వ అధ్యాయము 26 నుండి 28 వచనాలలో ఈ విధంగా చెప్పబడింది. “చూడుడి, నేడు నేను మీ యెదుట దీవెనను శాపమును పెట్టుచున్నాను( క్రీస్తు మనస్సు దీవెన లేదా శారీరక మనస్సు మరణము) నేను నేడు మీకాజ్ఞాపించు మీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను మీరు వినిన యెడల( మీ ఇష్టాన్ని కాక తండ్రి చిత్తానికి మిమ్మల్ని మీరు అప్పగించుకొనిన యెడల) దీవెనయు, మీరు మీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను వినక ( దేవుని పోలి లేనటువంటి అనేక విషయమాలను దహించుటకు మీరు దేవునికి అవకాశము నివ్వకపోయిన యెడల) నేడు నేను మీకాజ్ఞాపించు మార్గమును విడిచి(క్రీస్తు మనస్సుకు వ్యతిరేకముగా నడచిన యెడల) మీరెరుగని ఇతర దేవతలను అనుసరించిన యెడల( లోకసంబంధమైన తలంపులు, శారీరక కోరికలను అనుసరించిన యెడల) శాపము నీకు కలుగును. మన జీవితంలో దేవుని వాక్యముతో ఏకీభవించని కొన్ని విషయాలు ఇంకా ఉన్నాయి. వాటిని బయటకు తీయడానికి కొన్ని సార్లు దేవుడు మన మార్గాలలో కొన్ని పరిస్థితులను తీసుకు వస్తాడు. దేవుడు మనతో యేమి మాట్లాడుచున్నాడో వాటిని వినుటకుగాను దేవుడు చాలా సార్లు మనలను దీనత్వములోనికి మరియు విరిగి నలిగిన స్థితిలోనికి తీసుకు వస్తాడు. నయోమి ఆమె భర్త విషయంలో దేవునికి ఈ విషయం తెలుసు అందుచేతనే వారిని శ్రమలలోనికి వెళ్ళునట్లు చేశాడు. ఇశ్రాయేలీయుల వలె వారు సంచారము చేయడం మొదలు పెట్టారు. వారు అరణ్యములో సంచారము చేసి అక్కడనే మరణించారు ఎందుకనగా వారు ఐగుప్తునుండి తీసుకువచ్చిన అనేక విషయాలను దేవుడు దహించడానికి వారు ఇష్టపడలేదు. నయోమి ఆమె భర్త వారు స్వంత నిర్ణయాలను తీసుకుంటున్నప్పుడు దేవుడు వారిని కంట్రోల్ చెయ్యలేదు. దేవుని ఇల్లును విడిచి అరణ్యమార్గములో సంచారము చేయడానికి వారు నిర్ణయించుకున్నారు. ఈ అరణ్యమార్గములో లేదా ఈ శ్రమలలో మొదట నయోమి భర్త, ఆ తరువాత ఆమె ఇద్దరు కుమారులు చనిపోయారు. ఎప్పుడైతే దేవునికి అవిధేయత కలిగి జీవించడం మొదలు పెడతావో అప్పుడే నీవు ఆత్మీయంగా చనిపోతావు.

దేవునితో మన సంబంధాన్ని జాగ్రత్తగా చూసుకోవడం అనేది చాలా ప్రాముఖ్యమైన విషయం. దేవునికి నీకు మధ్యలో ఏది అడ్డు వచ్చినా దానిని తొలగించుకొని దేవునితో నీ సంబంధాన్ని సరిచేసుకోవాలి. నీ జీవితంలో ఎదురైన క్లిష్ట పరిస్థితులను బట్టి నిన్ను నీవు నిందించుకోవద్దు, నిన్ను నీవు కఠినపరచుకోవద్దు. నీ పరిస్థితిని దేవునికి అప్పగించి ఆయనతో నడవడం కొనసాగించు. కొంతమంది క్రైస్తవులు వారి జీవితాలలో వచ్చిన కష్టాలను గురించి దేవుని నిందిస్తారు కాని దేవుడు ఎప్పుడూ కూడా సరియైనదానినే చేస్తాడు. నీ జీవితంలో దేవుడు అనుమతించిన ప్రతీ సమస్య లేదా ప్రతి కష్టము కూడా నిన్ను ప్రేమించి నిన్ను సరిచేయడానికే. కీర్తనల

గ్రంథము 66:12 లో ఈ విధంగా చెప్పబడింది **"నరులు మా నెత్తిమీద ఎక్కునట్లు చేసితివి మేము నిప్పులలోను నీళ్లలోను పడితిమి అయినను నీవు సమృద్ధిగల చోటికి మమ్మును రప్పించి యున్నావు''** నీ జీవితంలో సంభవించిన పరిస్థితులన్నీ నిన్ను దేవునిలో లోతైన ఆత్మీయ స్థితిలోకి తీసుకు వెళ్లడానికి సంభవించినవే. మన జీవితంలో ఎలాంటి పరిస్థితులు సంభవించినప్పటికి కృతజ్ఞతా పూర్వకంగా దేవునికి స్తుతి చెల్లించడం అలవరచుకోగలగాలి. నీవు స్తుతి చెల్లించాలని దేవుడు కోరు కుంటున్నాడు ఎందుకనగా స్తుతి చెల్లించడం ద్వారా నీ మనస్సు సమస్య వైపు గాక దేవుని వైపు మళ్లించ బడుతుంది. స్తుతించడం ద్వారా మన మనస్సు దేవుని వైపు మళ్లించ బడినప్పుడు మనకు ఎదురైన ప్రతి పరిస్థితిలోను ఆయన ఉండి వాటిని మనకు మేలుకరంగా మర్చునట్లు మనం చూడగలం. మన జీవితంలో ఇంకా దేవునికి వ్యతిరేకముగా ఉన్న వాటి విషయంలో దేవుడు కలుగజేసుకుని వాటిని దహించి వేయడం ద్వారా మనకు మంచి జరుగుతుంది. మీ మనస్సులో దేవునికి వ్యతిరేకముగా ఉన్న వాటినుండి మిమ్ములను విడిపించి స్వతంత్రులుగా చేయాలని ఆయన ఆశిస్తున్నాడు తద్వారా మీరు ప్రతిదినము దేవుని సన్నిధిని అనుభవించ గలుగుతారు. క్రీస్తులో విధేయత మరియు స్తుతి అనే రెండు సూత్రాలున్నాయి అవే దేవునితో మీ మొత్తం నడకకు దోహదం చేస్తాయి. మీ జీవిత విధానానికి ఈ రెండింటిని అన్వయించుకున్నట్లయితే ఇరుకు మార్గంలో నిలబడే సామర్ధ్యం మీకు కలుగుతుంది. మనం తండ్రికి అవిధేయత చూపినట్లయితే శ్రమలకు మరియు దిద్దుబాటుకు లోనవుతాము. యిర్మియా 2:19 లొ ఈ విధంగా చెప్పబడింది **''నీ దేవుడైన యెహోవాను విసర్జించుటయు, నీకు నా యెడల భయభక్తులు లేకుండుటయు బాధకును శ్రమకును కారణమగునని నీవు తెలునుకొని గ్రహించునట్లు నీ చెడుతనము నిన్ను శిక్షించును నీవు చేసిన ద్రోహము నిన్ను గద్దించునని ప్రభువును సైన్యములకధి పతియునగు యెహోవా సెల విచ్చుచున్నాడు''** నయోమి ఆమె స్వంత పాపములను బట్టి విరగగొట్టబడి తిరిగి దేవుని యొద్దకు తేబడింది. రూతు గ్రంథం 1 వ అధ్యాయము 6నుండి 7 వ వచనము వరకు ఈ విధంగా చెప్పబడింది **''వారికి ఆహారమిచ్చుటకు యెహోవా తన జనులను దర్శించెనని ఆమె మోయాబు దేశములో వినెను (దేవుని ఆత్మ ఆమెతో యేమి చెప్పుచున్నాడో దానిని వినెను) గనుక మోయాబు దేశము విడిచి (అరణ్యమార్గమును విడిచి) వెళ్ళుటకై ఆమెయు ఆమె కోడండ్రును ప్రయాణమైరి. అప్పుడు ఆమె యున్న స్థలమునుండి ఆమెతో కూడా ఆమె ఇద్దరు కోడండ్రును బయలు దేరి యూదా దేశమునకు (స్తుతి) తిరిగి పోవలెనని మార్గమున వెళ్లుచుండగా''** చాలా మంది దేవునికి అవిధేయత చూపి లోకములోనికి వెళ్లిపోయిన వారు అన్ని రకాల ఇబ్బందులలోను పడతారు. చివరకు వాళ్లు తమలో తాము ఇలా అనుకుంటారు, "నేను తిరిగి దేవుని మందిరానికి వెళితే నా పరిస్థితుల్లో మార్పు వస్తుంది'' అనుకుంటారు. కాని ఆ మార్పు నీ లోపలనుండి అనగా నీ మనస్సులో నుండి మరియు నీ ఆలోచనలలో నుండి రావాలి గాని బయట పరిస్థితులలో కాదు.

దేవుడు నీలో ఉన్నాడు, దేవుని రాజ్యము నీలో ఉంది. దేవుని ఇల్లు నీలో ఉంది. మార్పు అనేది నీ హృదయములో (మనస్సులో )చోటు చేసుకోవాలి. పశ్చాత్తాపము అనగా నీ మనస్సు మారడం మరియు దేవుని మార్గములో నీవు నడవడం అని అర్ధం. నయోమిలో పశ్చాత్తాపము చోటు చేసుకుంది.

నయోమి తన ఇద్దరు కోడండ్రును మోయాబు దేశము నుండి(అరణ్యమునుండి) దేవుని

యొద్దకు బయలు దేరి వెళ్ళుచుండగా ఒక కోడలు తన అత్తను విడిచి తన వారియొద్దకు మరియు తన దేవుళ్ల యొద్దకు తిరిగి వెళ్లిపోయెను. ఆమె తన పాపమునకు పశ్చాత్తాపము నొంది తన అత్త దేవుడైన యెహోవాను పూర్ణ హృదయంతో సేవించడానికి ఆమె ఇష్టపడలేదు. కొన్ని సార్లు మనము దేవుని గురించి తెలుసుకొని ఆయన సన్నిధిని అనుభవించినప్పటికి చాలా సార్లు తిరిగి మన ఆచారాలు, సిద్ధాంతాల వైపు వెళ్లిపోతూ ఉంటాము. అప్పుడు దేవుడు ఈ విధంగా అడుగుతాడు ఎందుకు నీవు ఇది చేస్తున్నావు? నిన్ను మతమునుండి, సంఘ ఆచారాల నుండి, లోక పద్ధతులనుండి నిన్ను బయటకు తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నాను అని ప్రభువు మనతో మాట్లాడతాడు.

నాకు ఒక సహోదరి తెలుసు. ఒక ప్రవక్త మందిరానికి వచ్చి దేవుడు నిన్ను ఆత్మలో నడవడానికి పిలుస్తున్నాడు అని ఈ సహోదరితో చెప్పాడు. కాని ఆమె తిరిగి మతము మరియు సంఘ పద్ధతులలోనికి వెళ్లిపోయింది.

ఆమెతో మాట్లాడుటకు రెండవ సారి కూడా దేవుడు అదే ప్రవక్తను పంపించి " ఎందుకు ఇంకా అవిధేయతలో కొనసాగుతున్నావు?'' అని అడుగుచున్నాడు. ఆ ప్రవక్త ఈ విధంగా అన్నాడు, సహోదరీ! ఆయనలో లోతైన ఆత్మీయ స్థితిలో నడిపించుట కొరకు దేవుడు నిన్ను పిలుస్తున్నట్లుగా దేవుడు నాకు చూపిస్తున్నాడు. నీవు ఈ మతాచారాలకు సంబంధించిన దానవు కావు అని చెప్పినప్పుడు ఆ సహోదరి దేవుడు నాతో మాట్లాడుచున్నాడని నాకు తెలుసు అంది ఎందుకంటే ఆ సమయంలో దేవుని ఆత్మ సంచారము ఆమెను ఆవరించింది. కాని ఆమె ఇంకనూ దేవునికి విధేయత చూపించడానికి అంగీకరించలేదు. ఆమె మనసంతా మతము మరియు సంఘ ఆచారాలమీద ఉంచింది. ఆమె వెళ్లేటటువంటి చర్చి ప్రజలంతా ఆమెను ఆ చర్చికి బిషప్‌గా చేశారు. చర్చి పద్దతులు ఆచారాల ప్రకారం ఆమె కొంత లాభాన్ని లేదా హోదాను పొందుకుంది కాని క్రీస్తులో ఆమె స్థానాన్ని కోల్పోయింది. దేవునితో లోతైన ఆత్మీయ నడకను వదులుకుంది. క్రీస్తు సంఘంలోని ప్రతి సభ్యుడు కూడా దేవుడు అతనిని ఎక్కడ ఉంచాలని ఆశిస్తున్నాడో అక్కడే అతను ఉండాలి. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 12 వ అధ్యాయము 18 వ వచనములో ఇలా చెప్పబడింది **<u>''అయితే దేవుడు అవయవములలో ప్రతి దానిని తన చిత్త ప్రకారము శరీరములో ఉంచెను''</u>** సంఘంలో నీవు ఏ స్థానములో ఉంటే అది దేవునికి ఇష్టమో ఆ స్థానములో నిన్ను ఉంచడానికి దేవునికి నీవు అవకాశమివ్వాలి. దేవునికి విధేయత చూపించి ఆయన నీ జీవితంలో చేయాలనుకన్నదానికి నీవు అవకాశము ఇవ్వకపోయినట్లయితే దేవుడు నీ యెడల కలిగియున్న గొప్ప ఉద్దేశ్యాన్ని ఆయన నెరవేర్చలేడు తద్వారా ఆయన ఇచ్చే ఉన్నతమైన స్థానాన్ని నీవు కోల్పోతావు.

ప్రకటన గ్రంథము 12 వ అధ్యాయము 5 వ వచనము **<u>"సమస్త జనములను ఇనుప దండముతో ఏలనైయున్న ఒక మగ శిశువును ఆమె కనగా, ఆమె శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనము యొద్దకును కొనిపోబడెను''.</u>** మనలో ప్రతి ఒక్కరిలోను మనుష్య కుమారుడు ( క్రీస్తు లేదా దేవుని స్వభావము) జన్మించాలని దేవుడు కోరుకుంటున్నాడు. జీవాహారము మరియు సత్యస్వరూపి యగు క్రీస్తు ప్రేమలో మనము నడవాలని దేవుడు కోరుకుంటున్నాడు. మనము ఆయనలో ఉన్నప్పుడు మనకు కావలసిన సమస్తము ఆయనలోనే ఉన్నాయి మన అవసరతల కోసం బయటకు చూడవలసిన అవసరం ఉండదు. నయోమి తన మిగిలిన కోడలైనటువంటి రూతుతో ఈ విధంగా మాట్లాడెను **<u>" ఆమె ఇదిగో నీ తోడికోడలు తన జనుల యొద్దకును తన దేవుని యొద్దకును తిరిగి పోయినదే; నీవును నీ తోడికోడలు వెంబడి</u>**

**వెళ్ళుము అనెను అందుకు రూతు నా వెంబడి రావద్దనియు, నన్ను విడిచి పెట్టుమనియు నన్ను బ్రతిమాలు కొనవద్దు. నీవు వెళ్ళు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటనే నేను నివసించెదను, నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు;''** రూతు నయోమికి దగ్గరగా ఉండటానికే ఇష్టపడింది ఎందుకంటె నయోమి సరియైన మార్గంలో నడిపించ బడుతుందని ఆమెకు తెలుసు.

ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 3 వ అధ్యాయము 17 వ వచనములో పౌలు ఈ విధంగా చెప్పుచున్నాడు **" సహోదరులారా, మీరు నన్ను పోలి నడచుకొనుడి; మేము మీకు మాదిరియై యున్న ప్రకారము నడచుకొనువారిని గురి పెట్టి చూడుడి''.** నన్ను పోలి నడచుకోండి నన్ను మాదిరిగా తీసుకుని నడచుకోండి అని పౌలు అంటున్నాడు. పౌలు నన్ను పోలి నడుచుకోండి అని చెప్పడానికి కారణం యేమిటి అంటే, అతను ఆత్మలో నడుస్తున్నాడు మరియు క్రీస్తు మనస్సు కలిగి నడుస్తున్నాడు కాబట్టి ఆయన అలా చెప్పగలుగుతున్నాడు. కొంతమంది ఆయనను వెంబడించారు, కొంతమంది వెంబడించలేక పోయారు. కొంతమంది అయితే కొంతకాలం ఆయనను వెంబడించి తరువాత క్రీస్తు సిలువకు శత్రువులుగా మారి పౌలును హింసించడం మొదలు పెట్టారు. రూతు నయోమితో చెప్తుంది, **"నీవు వెళ్ళు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటనే నేను నివసించెదను, నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు''** తనతో కూడా వచ్చుటకు ఆమెకు మనస్సు కుదిరెనని నయోమి తెలుసు కొనునప్పుడు అందును గురించి ఆమెతో మాట్లాడుట మానెను.

నీ పూర్ణ హృదయముతో నీవు దేవుని వెంబడించడానికి నీ మనస్సును సిద్ధపరచుకొన్నప్పుడు దేవుడు విడువక నీతో మాట్లాడతాడు, నీ విషయాలలో ఆయన కలుగజేసుకుని నీకు సహాయం చేస్తాడు. మరొక విధంగా చెప్పాలంటే, నీవు దేవుని వైపు తిరిగినప్పుడు ఆయన నిన్ను శ్రమలలో నుండి విడిపిస్తాడు లేదా తరచుగా నిన్ను అగ్నిలో ఉండకుండా సహాయం చేస్తాడు. లోకాన్ని విడిచి విరిగి నలిగిన హృదయంతో దేవునికి విధేయత కలిగి ప్రతి సమయమందు ఆయనను స్తుతించినప్పుడు దేవునిలో లోతైన ఆత్మీయ స్థితిలో నడిపించబడతాము.

**దేవుని ఎరుగు నిమిత్తము** పౌలు సమస్తమును పెంటగా ఎంచుకున్నాడు. నీవు ఏ స్థితిలో ఉన్నప్పటికి, దేవుని వెంబడించడానికి నీవు నిర్ణయం తీసుకున్నప్పుడు ఆయన నీ పక్షముగా ఉంటాడు. దేవుని ఆత్మ నడిపించిన చేటికే నీవు వెళతావు. తండ్రీ, నీవు ఇష్టపడని అనేక సంగతులు నాలో ఇంకా ఉన్నాయి వాటిని దహించి వేసి నాకు నీ మార్గములు బోధించుము అని నీవు దేవునికి మొక్కుపెట్టినప్పుడు ఆయన కుమారుడిగా నిన్ను దగ్గరకు తీసుకుని నిన్ను సరిచేస్తాడు. నీవు ఆయన ప్రేమలో పడినప్పుడు ఆయన ఎవరో మరియు ఆయన ఎలాంటివాడో నీవు తెలుసుకుంటావు, ఆ తరువాత నిజంగా నీవు ఎవరివో తెలుసుకునే స్థితికి వస్తావు. యేసుక్రీస్తు అనేక సహోదరులలో మొదటివాడై యున్నాడు.

రూతు తన అవసరతలు గాక ఇతరుల అవసరతలు చూడటం మొదలుపెట్టింది. ఆమె కోసిన పంటను చూసింది దాని గురించి జాగ్రత్త తీసుకోవలసిన అవసరతను చూసింది తను ఇష్టపూర్వకంగా పొలములో పనిచేయడానికి వెళ్ళింది. బోయాజు క్రీస్తుకు సాదృశ్యంగా ఉన్నాడు మరియు ఉపకారం చేయాలనే దృష్టితో ఆమె వైపు చూశాడు ఎందుకనగా ఆమె తన స్వంత అవసరతలను చూడలేదు గాని ఇతరుల అవసరతలను తీర్చడం కొరకు పనిచేయుడానికై పంట పొలములోనికి వెళ్ళింది. మత్తయి 6 వ అధ్యాయము 31 నుండి 33 వచనాల **" కాబట్టి - యేమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి**

**ధరించుకొందుమో అని చింతింపకుడి; అన్య జనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడు అవన్నియు మీకు అనుగ్రహింపబడును** రూతు గ్రంథము 3 వ అధ్యాయము 1 వ వచనములో ఈ విధంగా ఉంది **“ఆమె అత్తయైన నయోమి-నా కుమారీ నీకు మేలు కలుగునట్లు నేను నీ కొరకు విశ్రాంతి విచారింప వలసిన దానను కాదా.** మరొక మాటలో చెప్పాలంటే రూతు మనస్సుకు విశ్రాంతి కనుగొనుట అవసరమని నయోమి రూతుతో చెప్తుంది. **“ఎవని పనికత్తెల యొద్ద నీవు ఉంటివో ఆ బోయాజు మనకు బంధువుడు. ఇదిగో ఈ రాత్రి అతడు కళ్లమున యవలు తూర్పారబట్టింప బోవుచున్నాడు”**

నీవు నేను కూడా ఈ కళ్లమునకు వెళ్లవలసి ఉంది. కళ్లము అంటే యేమిటి? ఇది దేని కొరకు అవసరమై ఉంది? కళ్లము అనగా మన హృదయంలో ఉన్న చెడును అంతటిని దహించి వేసే గాలి మరియు అగ్నియే ఈ కళ్లము. దేవుని విశ్రాంతిలో మనము నిలిచియుండటానికి అనుకూలంగా మనలో ఉన్న ప్రతి వ్యర్థత ఈ కళ్లము ద్వారా వేరు చేయబడుతుంది. మత్తయి సువార్త 3 వ అధ్యాయము 12 వ వచనము **“ఆయన చేట ఆయన చేతిలో ఉన్నది; ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రము చేసి గోధుమలను కొట్టులో పోసి, ఆరని అగ్నితో పొట్టును కాల్చివేయునని వారితో చెప్పెను”** నీవు క్రీస్తులో అధికముగా ఫలించునట్లుగా నీలో క్రీస్తును పోలి లేని సంగతులను దహించి వేసేదే ఈ కళ్లము. క్రైస్తవులు దేవా నన్ను మార్చు అని అడుగుతారు కాని దేవుడు వారిని మార్చడానికి కళ్లమునకు వారిని తీసుకువెళ్లినప్పుడు దేవుని మీద కోపగించుకొని దేవుని మీద ఫిర్యాదులు చేస్తారు. చాలా మంది దేవుని నుండి బయటకు వెళ్లిపోతారు. కాని మనము అర్థం చేసుకోవలసినది యేమిటనగా, నీవు వేటికి బానిసగా ఉన్నావో వాటినుండి విడిపించి, దేవుని స్వరూపంలోనికి నిన్ను మార్చేదే దేవుని అగ్ని అనే విషయాన్ని నీవు అవగాహన చేసుకోవాలి.

దానియేలు గ్రంథంలోని షద్రక్, మేషాకు అబెద్నగోలను మీరు జ్ఞాపకం చేసుకొన్నట్లయితే, వారు బంధించబడి యేడంతలు ఎక్కువ చేయబడిన టువంటి వేడిమి గల మండుచున్న ఆ గుండములో త్రోయ బడ్డారు. యేడు అనగా పరిపూర్ణతకు సాదృశ్యం. అయితే ఆ రాజు వేడిమి గల మండుచున్న ఆ గుండములోనికి చూచి, **ఇదిగో నేను నలుగురు మనుష్యులు బంధకములు లేక అగ్నిలో సంచరించుట చూచుచున్నాను; వారికి హాని యేమియు కలుగ లేదు; నాల్గవ వాని రూపము దేవ దూతల రూపమును పోలినదని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.** రాజు మరియు వారి మనుష్యులు వారికి చెడు కలిగించాలని అగ్ని గుండములో వేశారు కాని దేవుడు వారిని పరిపూర్ణులుగా చేయడానికి అగ్నిని వాడుకున్నాడు. ప్రకటన గ్రంథము 3 వ అధ్యాయము 18 వ వచనము **“నీవు ధనవృద్ధి చేసుకొనునట్లు అగ్నిలో పుటము వేయబడిన బంగారమును, నీ దినమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించు కొనుటకు తెల్లని వస్త్రములను, నీకు దృష్టి కలుగునట్లు నీ కళ్లకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను.** అగ్నిలో పుటము వేయబడటం ద్వారా బంగారము శుద్ధి చేయబడుతుంది. మన విషయంలో కూడా దేవుడు ఈ విధంగానే చేస్తున్నాడు. మనలను అగ్నిలో ఉంచడం ద్వారా అనగా అగ్నిలాంటి శ్రమలలో ఉంచడం ద్వారా దేవుని పోలి లేని విషయాలను బయటకు తెచ్చి వాటిని దహించి వేస్తాడు. దేవుని స్వభావానికి దేవుడే నిదర్శనం. దేవుడు మన జీవితాలలో ఈ విధమైన క్రియ చేయడం ద్వారా వ్యర్థత అంతా దహించివేయబడి ఆయన నీతి

మాత్రమే నిలుస్తుంది. తెల్లని వస్త్రములు ఆయన నీతికి సాదృశ్యంగా ఉంది. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 4 వ అధ్యాయము 24 వ వచనము **"నీతియు యధార్ధమైన భక్తి గలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించు కొనవలెను"** **"నీవు స్నానము చేసి తైలము రాచుకొని నీ బట్టలు కట్టుకొని ఆ కళ్లమునకు వెళ్లుము; అతడు అన్నపానములు పుచ్చు కొనుట చాలించువరకు నీవు అతనికి మరుగై యుండుము. అతడు పండుకొనిన తరువాత అతడు పండుకొనిన స్థలమును గుర్తెరిగి, లోపలికి పోయి అతని కాళ్లమీద నున్న బట్ట తీసి పండుకొనవలెను. నీవు చేయవలసిన దానిని అతడు నీకు తెలియచేయునని ఆమెతో అనగా"** తన మనస్సును శుద్ధి చేయడానికి క్రీస్తుకు అవకాశము నివ్వ వలసిన అవసరత ఉందని నయోమి రూతుతో చెప్పుచున్నది. ఆయన అధికారములో ఏ విధంగా నడచు కోవలెనో రూతు నేర్చుకోవలసిన అవసరత ఉంది. నవీన స్వభావమును ధరించుకొని ఆయన నీతిలో నడవవలసి ఉంది. ఆమె పండుకొన వలసిన స్థలమును( ఆయన మాదిరిని అనుసరించడానికి ) ఆమె గుర్తుపెట్టుకొనవలసిన(ఆయనతో దగ్గర సహవాసం) అవసరం ఉంది. ఆయన విశ్రాంతిలో ప్రవేశిం చడానికి క్రీస్తుతో కూడా పండుకొన వలసి ఉంది. నయోమి దేవుని జ్ఞానానికి సాదృశ్యంగా ఉంది. రూతు క్రీస్తుతో కలసి విశ్రమించడానికి ప్రోత్సాహపరుస్తుంది తద్వారా తన మనస్సుకు విశ్రాంతిని ఆమె కనుగొనును. నీలో ఉన్న క్రీస్తుతో కూడా నీవు పండుకొనకపోయినట్లయితే నీవు విశ్రాంతిని పొందలేవు. క్రీస్తుకు మరియు ఆయన వాక్యానికి నిన్ను నీవు అప్పగించుకొనడానికి నీవు ఇష్ట పడగలగాలి. క్రీస్తుతో పండుకొనడం అనగా ఎలాంటి పరిస్థితిలో నైనా సరే దేవునితో ఏకీభవించే స్థితికి నీ మనస్సు రావడం. ఈ విధంగా చేయడం నీవు నేర్చుకున్నప్పుడు ఆయన విశ్రాంతిని, సమాధానమును మరియు ఆయన ఆనందమును తిరిగి నీవు పొందగలవు. చాలా కష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్న సమయాలు నీ జీవితంలో ఉన్నాయని నాకు తెలుసు. అయితే దేవునికి నిన్ను నీవు అప్పగించకోవడం నేర్చుకున్నప్పుడు నీ జీవితంలో నీ కెదురయ్యే క్లిష్ట పరిస్థితుల మీద విజయాన్ని పొందగలవు అని కూడా నాకు తెలుసు.

కొంతమంది తమ జీవితాలలో తాము ఎదుర్కొంటున్న పరిస్థితులను దేవుడు మార్చాలని కోరుకుంటారు. కాని వారి జీవితంలో మార్పు రానంత వరకు వారి పరిస్థితులలో కూడా మార్పు రాదు. ప్రతి విషయంలోను దేవునికి స్తుతి చెల్లించడం నేర్చుకున్నప్పుడు మనకెదురయ్యే ప్రతి సమస్యను అధిగమించి విజయాన్ని పొంద గలము. నీవు ఈ విధంగా చేయగలి గినప్పుడు నీ చుట్టూ నరకమును అనుభవిస్తున్నటువంటి పరిస్థితులు ఉన్నప్పటికి నీవు ఆయన శాంతిని సమాధానమును అనుభవించగలవు. బోయాజు పాదముల యొద్ద పండుకొనుమని నయోమి రూతుతో చెప్పింది. పాదములు నడకను సూచిస్తున్నాయి. క్రీస్తుకు లోబడుట మొదలు పెట్టినప్పుడు క్రీస్తుతో నడిచే అనుభవాన్ని పొందుకోగలము. క్రీస్తుతోనడవడం మొదలుపెట్టి నప్పుడు లోకం మిమ్మలను ద్వేషిస్తుంది. యోహాను సువార్త 15 వ అధ్యాయము 18 మరియు 19 వచనాలు **"లోకము మిమ్మును ద్వేషించిన యెడల మీకంటె ముందుగా నన్ను ద్వేషించెనని మీరెరుగుదురు. మీరు లోక సంబంధులైన యెడల లోకము తన వారిని స్నేహించును. అయితే మీరు లోక సంబంధులు కారు; నేను మిమ్మును లోకములో నుండి యేర్పరచు కొంటిని; అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించు చున్నది".**

మార్త, మరియలను జ్ఞాపకం చేసుకుందాం. మరియ యేసు పాదముల యొద్ద కూర్చుని ఆయన వాక్యమును వినుచుండెను . మార్త

అయితే దేవుని కొరకు కష్టపడి పనిచేస్తూ చాలా బిజీగా ఉంది. దేవుడు ఆయన కొరకు నీవు పనిచేయాలని ఆయన కోరుకోవడం లేదు కాని ఆయన నీ ద్వారా పనిచేయాలని కోరుకుంటున్నాడు. యేసు మార్తతో ఈ విధంగా చెప్తున్నాడు **“ మార్తా మార్తా నీ వెందుకు అనేకమైన విషయాలలో తొందర పడుచున్నావు మరియు శ్రేష్టమైన దానిని ఎన్నుకుంది అది ఆమె యొద్దనుండి తీసి వేయ బడదు”.**

మరియ యేసు పాదముల యొద్ద కూర్చుని ఆయనతో లోతైన సహావాసములోనికి తీసుకుని వెళ్లేటటు వంటి ఆయన మార్గాలను గురించి నేర్చుకుంటుంది. మార్త సరిచేయబడింది మరియు ఆమెలో మార్పు తీసుకురాబడింది. దేవుని తీర్పు నీ మనస్సులో గొప్ప మార్పు తీసుకుని వస్తుంది. రూతు గ్రంధము 7 వ అధ్యాయము 3 వ వచనములో బోయాజు మనస్సున సంతోషించున ట్లు అన్నపానములు పుచ్చుకొని లోపలికి పోయి ధాన్యపు కుప్ప యొద్ద పండుకొనినప్పుడు ఆమె మెల్లగా పోయి అతని కాళ్లమీదనున్న బట్ట తీసి పండుకొనెను. ధాన్యపు కుప్ప (ధాన్యము) దేవుని వాక్యానికి సాదృశ్యముగా ఉన్నది. నీవు క్రీస్తుతో కలిసి పండుకొనినప్పుడు దేవుడు ఆయన వాక్యముతో నిన్ను పోషించడం మొదలు పెడతాడు. ఈ వాక్యము నిన్ను చాలా గొప్పగా ఆశీర్వదిస్తుంది మరియు నీ మనస్సులో గొప్ప మార్పును తీసుకు వస్తుంది. ఇక్కడ దేవుని రాజ్యానికి సంబంధించిన రహస్యాలను దేవుని ఆత్మ ద్వారా నీకు తెలియచేయ బడుతుంది.

రూతు బోయాజు పాదముల యొద్ద కొద్ది సమయము పండుకొనిన తరువాత అక్కడ వివాహము చోటుచే సుకుంది. క్రీస్తుతో నీవు పండుకొని నప్పుడు తండ్రికి నిన్ను నీవు అప్పగించుకోవడం నేర్చుకుంటావు, ఆ తరువాత నీ మనస్సుకు దేవుని ఆత్మకు మధ్య వివాహము చోటు చేసుకుంటుంది. రూతు బోయాజును వివాహము చేసుకున్నందుకు ప్రతిఫలముగా ఆమె గర్భము ధరించింది ఆ తరువాత ఆమె ఒక కుమారునికి జన్మనిచ్చింది.

తండ్రితో ఐఖ్యము చెందడం మరియు వివాహము ద్వారా నీవు ఒక కుమారుని కంటావు. క్రీస్తు నీ నుండి జన్మించాలని ఆయన కోరు కుంటున్నాడు. క్రీస్తు నీ ద్వారా ప్రత్యక్షపరచ బడాలని ఆయన కోరుకుంటున్నాడు. ఆయన మొదటి కుమారుడైనటువంటి యేసుక్రీస్తు పోలికలో అనేకమంది కుమారులను ఉత్పత్తి చేయులాగున దేవుడు మనిషిని సృజించి మనిషితో ఐఖ్యము చెందాలని ఆయన కోరుకుంటున్నాడు. రోమా పత్రిక 8 వ అధ్యాయము 19 నుండి 23 వచనాల వరకు ఈ విషయం గురించే చెప్పబడింది **“దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచూ కనిపెట్టుచున్నది. యేలయనగా సృష్టి నాశనమునకు లోనైన దాస్యములో నుండి విడిపింపబడి దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణ గలదై, స్వేచ్ఛగా కాక దానిని లోపరచి నవాని మూలముగా వ్యర్థపరచబ డెను. సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవంగా మూలుగుచూ ప్రసవవేదన పడుచున్నదని యెరుగుదుము. అంతేకాదు ఆత్మ యొక్క ప్రథమ ఫలములనొందిన మనము కూడా దత్త పుత్రత్వము కొరకు అనగా మన దేహము యొక్క విమోచన కొరకు కనిపెట్టుచు మూలుగు చున్నాము”.** మరొక మాటలో చెప్పాలంటే సృష్టి యావత్తు అనగా ఈ ప్రపంచమంతా కూడా దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఎదురు చూచుచున్నది. నీనుండి మరియు నానుండి దేవుని కుమారుడు జన్మించడం ద్వారా వారు విడుదల పొంది దేవుని రాజ్యాన్ని వారు అనుభవించాలని ఎదురు చూస్తున్నారు. దేవుని కుమారులు పరిపక్వతచెంది తండ్రి స్వభావము లోనికి వచ్చి వారిని విడిపించాలని వారు

మూలుగుచూ ఎదురు చూస్తున్నారు. మన మధ్య మరియు మనలో ఇంకా మిగిలియున్నటు వంటి శారీరక సంబంధమైన అతి చిన్న అంశమును కూడా తండ్రి దహించి వేయుటకొరకు దేవుని కుమారులను బాధాకరమైన పరిస్థితుల గుండా తీసుకెళ్లడం ద్వారా వారు కూడా మూలుగుచూ కనిపెట్టుచున్నారు తద్వారా క్రీస్తు మన నుండి ఉద్భవించును. మనము కూడా మన శరీర విమోచన కొరకు ఎదురు చూచుచున్నాము. ఆదికాండము 1 వ అధ్యాయములో దేవుడు ఈ విధంగా చెప్పాడు **"దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము''** ఆదినుండి ఇది దేవుని ప్రణాళికయై యుంది. ఆయన ప్రణాళికలో ఎటువంటి మార్పు ఉండదు.

మనము ఆయన ఆత్మలో (క్రీస్తు మనస్సులో) నడిచినప్పుడు ఆయన స్వరూపములో ఆయన పోలికలో నడవగలము అనగా ఆయన స్వరూపమును మన ద్వారా చూపగలము. కాని దేవుని నుండి జారి వెనుదిరిగి లోకములోనికి వెళ్లిపోయే చాలా సందర్భాలు ఉంటాయి. దేవుని రాజ్యానికి వ్యతిరేకముగా నీలో ఉన్నటువంటి చీకటి సంబంధమైన అంశాలు విషయంలో దేవుడు కలుగజేసుకోవడానికి దేవునికి నీవు అవకాశమిచ్చినప్పుడు దేవుని సమాధానమును మనము అనుభవించగలము. నీ ఆత్మ పూర్తిగా ఆయన స్వాధీనములోనికి వెళ్లినప్పుడు ఇక నీవు గాని నీ స్వచిత్తము కాని అక్కడ ఉండదు దేవుడు మాత్రమే ఉంటాడు.

ఇదే ప్రభువు దినము, ఒకరితో ఒకరము మరియు తండ్రితో మనమందరము ఐఖ్యమవ్వవలసిన దినము. ఆయన సృష్టించినటువంటి ఈ సృష్టికి ఆయన యేమై ఉన్నాడో దానిని తెలియజేయడం కోసం మరియు ఆయన తెలియజేయాలనుకున్నదానిని ఆయన కుమారుల ద్వారానే తెలియజేయడానికి ఆయన సిద్ధపడుచున్నాడు. కొంతమంది దేవుని కుమారులు ఆయనతో పరిపాలన చేస్తున్నారు మరియు దేవుడు ఆయన మహిమ కొరకు ఆయన సృష్టిని విడిపించడానికి వారి ద్వారా పనిచేస్తున్నాడు. దేవుని కృప ద్వారా తండ్రిలో వారికివ్వబడిన సరియైన స్థానాన్ని వారు తీసుకున్నారు. క్రీస్తుతో వారు కలిగియున్న ఏకత్వములో నుండి తండ్రి ఆయన యొక్క గొప్ప కార్యాలను వారి ద్వారా జరిగిస్తున్నాడు. ప్రకటన గ్రంధము 3:21 లో ఈ విధంగా చెప్పబడింది **"నేను జయించి నా తండ్రితో కూడా ఆయన సింహాసనము నందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతో కూడా నా సింహాసనము నందు కూర్చుండనిచ్చెదను".**మరియు ప్రకటన 2:26,27 లో ఆయన ఈ విధంగా చెప్పుచున్నాడు **"నేను నా తండ్రి వలన అధికారము పొందినట్టు జయించుచు అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అధికారము ఇచ్చెదను. అతడు ఇనుప దండముతో వారిని ఏలును; వారు కుమ్మరివాని పాత్రల వలె పగులగొట్ట బడుదురు''** ఆయన రాజ్యములో ప్రవేశించుటకు గాను ఆయన కుమారుల ద్వారా ఆయన జనములను పరిపాలిస్తున్న సమయంలో మనము ఉన్నాము. ఇది ఎలా జరుగుతుంది అని గనుక మనము ఆలోచించినట్లయితే జకర్యా 4:6 లో ఈ విధంగా చెప్పబడుతుంది **''శక్తి చేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మ చేతనే ఇది జరుగునని సైన్యముల కధిపతియునైన యెహోవా సెలవిచ్చెను''** ఆయనకు లోబడినవారు మరియు వారి ద్వారా ఆయన కార్యాలను జరిగించడానికి ఇష్టపడేవారి ద్వారా ఆయన ఆలోచనలను (సృజనాత్మక వాక్కును) ఆయన సూచించిన ప్రకారము ఈ భూమియందంతటికి ఆయన పంపిస్తున్నాడు. ఆయన వాక్కు ఆయన ఆత్మ ద్వారా బాణము వలె విదేశాలకు వెళ్లి ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చును. భూమి

ఆకాశములను ఆయున కదిలిస్తున్నాడు. **ఇప్పుడు జరుగుచున్నది ఇదే.**

ఆయున సర్వాధికారియైన దేవుడు! నీ దేవుడు పరిపాలిస్తున్నాడు. శక్తియు మహిమయు ప్రభావము ఎల్లప్పుడు ఆయున నామమునకే.